ప్రజాస్వామ్య రక్షణకు సిద్ధం కావాలి

- ఎంపీ మల్లు రవి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

వనపర్తి టౌన్, డిసెంబర్ 22 : భారత రాజ్యాంగాన్ని చెరపడుతూ ప్రజాస్వామ్యాన్ని దేశ ప్రధాని నరేంద్రమోదీ, అమిత్‌షాలు ఖూనీ చేస్తున్నారని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను మోదీ ప్రభుత్వం క్యాబినేట్ నుంచి తప్పించాలని, ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోదీ, అమిత్‌షాలు నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్నారని, పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. సోమవారం నుంచి పార్లమెంట్ స్థాయిలో అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ర్యాలీ చేపడుతుందని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్‌చైర్మన్ కృష్ణ, కౌన్సిలర్లు వెంకటేశ్, శంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే విజయుడు

ఎల్‌వోసి కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 22 : అలంపూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా నడవాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా ఎల్‌వోసీ కాపీని బాధితులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధే నా లక్ష్యమన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని అ సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అలంపూర్ మండలంలోని కోనేరు గ్రామానికి చెందిన స్వాములకు అప్లికేషన్ కోసం రూ.4లక్షల ఎల్‌వోసీ కాపీని అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెబ్బేరు, డిసెంబర్ 22 : పెబ్బేరు మున్సిపాలిటీలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదివారం రాత్రి శంకుస్థాపన చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.2.80కోట్లతో చేపట్టిన మురుగు కాల్వల నిర్మాణానికి, రూ.22 లక్షలతో చేపట్టే విద్యుత్తు స్తంభాల తొలగింపు కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. సుభాష్ చౌరస్తా నుంచి అంబేద్కర్‌నగర్ వరకు ఉన్న వనపర్తి రోడ్డు వెడల్పులో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు పార్వతి, సుమతి, అక్కమ్మ, నాయకులు శ్రీనివాసగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అడుగులు

- స్థల పరిశీలన చేసిన అధికార బృందం

ఆలయ భూములను పరిశీలిస్తున్న అధికార బృందం సభ్యులు

అలంపూర్, డిసెంబర్ 22 : ఆలయానికి సంబంధించిన ప్రాంతాల అభివృద్ధి పనులకు అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ఆయా ప్రాంతాల్లో చేపట్టవల్సిన పనులకు సంబంధించి ఆర్కిటెక్షర్ సత్యనారాయణమూర్తి, ఎండోమెంట్ డిప్యూటీ సెక్రటరీ తులసి ఆలయ ఈవో పురెందర్‌కుమార్ స్థల పరిశీలన చేశారు. ఆలయ పరిసరాల రోడ్ల అభివృద్ధి, ప్రసాద్ స్కీం భవనాన్ని, ఆలయ భూములను పరిశీలించారు. 44వ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న దేవస్థానం వ్యవసాయ యోగ్యం కాని, భూముల్లో పెట్రోల్ పంపులు, వాణిజ్య సంబంధిత సమూహాలకు లీజుకు ఇవ్వడం వంటి వాటిపై సమాలోచనలు చేశారు. అదేవిదంగా ఆర్చి గేట్ నిర్మాణానికి ప్రతిపాదనలు, పబ్లిక్ కమ్యూనిటీ సెంటర్, పార్కింగ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ చంద్రయ్య చారి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ధాన్యం కొనుగోలులో అలసత్వం

- కమ్ముకుంటున్న కారు మబ్బులు
- ఆందోళనలో రైతులు
- పట్టించుకోని అధికారులు

ఉప్పల గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద నిల్వ ఉన్న ధాన్యం

అయిజ, డిసెంబర్ 22 : ధాన్యం కొనుగోలులో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు వరి ధాన్యం తరలించినప్పటికీ గన్నీ బ్యాగులు సకాలంలో అందించక పోవడంతో కొనుగోలు ఆలస్యమవుతున్నది. వాతావరణ శాఖ అధికారులు అకాల వర్షాల ప్రభావం ఉందని ప్రకటిస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సకాలంలో రైతులకు గన్నీ బ్యాగులు సరఫరా చేసి కొనుగోలు చేస్తే ఇబ్బందులు తప్పుతాయని రైతులు చెబుతున్నారు. అయిజ మండలంలోని ఉప్పల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం తరలించి వర్షానికి తడవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వచ్చిన ధాన్యం వచ్చినట్లే కొనుగోలు చేస్తే ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదని రైతులు పేర్కొన్నారు. అయిజ మండలంలోని అయిజ, ఉప్పల, పులికల్, సింధనూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో మేడికొండ, చిన్న తాండ్రపాడు గ్రామాల్లో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులు, కారు మబ్బులు కమ్ముకుంటుండటంతోరైతులు ఆందోళన చెందుతున్నారు. గన్నీ బ్యాగులు సకాలంలో అందజేయడం తోపాటు వరుస క్రమంలో వచ్చిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

గణిత శాస్త్ర ప్రసిద్ధుడు రామానుజన్

అయిజ : నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 22 : గణిత శాస్త్ర ప్రసిద్ధుడు రామానుజన్ అని మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్, ప్రజా వాగ్గేయకారుడు రాజరాం ప్రకాశ్ అన్నారు. ఆదివారం శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి వేడుకలను మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గణితంపై ఆసక్తి పెంచుకోవాలని, నిత్యం సాధనతో గణితాన్ని సులభతరం చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో కవి పండిడుతు గిరిరాజాచారి, స్ఫూర్తి వేదిక నాయకులు నాగరాజు, చంద్రశేఖర్‌నాయక్, రాంబాబు, ఈశ్వర్, నాగర్జున పాల్గొన్నారు.

గణితంపై ఆసక్తి పెంచుకోవాలి

అయిజ, డిసెంబర్ 22 : విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంపొందించుకోవాలని కరస్పాండెంట్ వెంకటేశ్ సూచించారు. ఆదివారం పట్టణంలోని గీతాంజలి ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగిన శాస్త్రవేత్తల్లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ ఒకరని పేర్కొన్నారు. విద్యార్థులు గణితంపై భయాన్ని వీడి అభిరుచి, ఆసక్తి కనబర్చాలన్నారు. బాల్యంలోనే గణితంపై పట్టు సాధించిన ధీశాలి శ్రీనివాస రామానుజన్ అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం గణితంపై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించడం తోపాటు గణిత శాస్త్ర ముగ్గులు, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్రహోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

అలంపూర్, డిసెంబర్ 22 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యాలను నిరసిస్తూ ఆదివారం అలంపూర్ పట్టణంలో అంబేద్కర్ అభిమానులు, చైతన్య యువజన సంఘం ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, విజయ భాస్కర్, రవికుమార్, మద్దిలేటి, రజిని బాబు, బుచ్చన్న పాల్గొన్నారు.

మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మహిళ అదృశ్యం

కొత్తకోట, డిసెంబర్ 22 : మండల కేంద్రంలో ఓ మహిళ అదృశ్యమైన ఘటన ఆదివారం చోటుచేసుకున్నది. ఎస్సై ఆనంద్ కథనం మేరకు బుడగ జంగం మానస అలియాస్ శివ తీ వివాహిత మండంలోని స్థానిక భారతీయ విద్యామందిర్ పాఠశాల పక్కన ఉండేవారు. ఈనెల 7వ తేదీన రాత్రి సమయంలో ఆమె ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని ఎస్సై పేర్కొన్నారు. ఆమెకు వివాహం జరిగి మూడు సంవత్సరాలు అయ్యిందని, ఇంట్లో భార్య భర్తలు ఇద్దరు గొడవ పడేవారని, అందువల్ల ఆమె మనస్తాపానికి గురై ఇంట్లో నుంచి వెళ్లి పోయిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జిల్లెడుదిన్నె రైతుకు పుడమిపుత్ర పురస్కారం

వడ్డేపల్లి, డిసెంబర్ 22 : మండలంలోని జిల్లెడుదిన్నె గ్రామానికి చెందిన రైతు చాణేశ్వర్ రెడ్డికి గ్లోబల్ ఫ్యామిలి, గాంధీజ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థల ఆధ్వరంలో పుడమి పుత్ర పురస్కరాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండ్ల తోటలు, పంట దిగుబడులతో అధిక లాభాలను అందుకుంటు అత్యధిక దిగుబడులను అంధించినందుకు ఈ పురస్కరాన్ని అందజేసినట్లు తెలిపారు. వడ్డేపల్లి మండల రైతుకు పుడమి పుత్ర పురస్కరం అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

పుడమిపుత్ర పురస్కరాన్ని అందుకుంటున్న చాణేశ్వర్ రెడ్డి

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణవేణి

వనపర్తి టౌన్, డిసెంబర్ 22 : ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, గీత డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రేషన్ కార్డులపై సంక్రాంతికి సన్నబియ్యం ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని, ముందుగా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఇప్పటికే కార్డులు కలిగిన వారి కుటుంబాల్లో పిల్లలు పెరిగి పెద్దవారయ్యారని వారి పేర్లను కార్డులో చేర్చాలని ఏళ్లుగా అడుగుతున్న పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. పాత కార్డులో వారి పేర్లు చేర్చాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, జయమ్మ, భూమిక, శిరీష, శ్రీదేవి పాల్గొన్నారు.

పరిమితికి మించి ఆటోలో ప్రయాణిస్తున్న ప్రజలు

ప్రయాణం.. ప్రమాదకరం

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 22 : ఆర్టీసీ బస్సులు లేక పోవడంతో ప్రయాణం తప్పనిసరి కావడంతో ప్రమాదమని తెలిసిన ప్రజలు ప్రయాణాలు సాగిస్తూ ప్రమాదాల భారిన పడుతున్న ఆర్టీసీ బస్సు సర్వీసులు మాత్రం మోక్షం లభించడం లేదు. ఉండవల్లి మండలం ఇటిక్యాలపాడు, మెన్నిపాడు, కలుగోట్లి, కంచుపాడు, చిన్న ఆముదాలపాడు గ్రామాల్లో బస్సు సర్వీసులు లేక ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. గత్యంతరం లేక ప్రైవేట్ వాహనాలే దిక్కు కావడంతో పరిమితికి మించి ప్రయాణాలు చేస్తూ ప్రమాదాల భారిన పడుతున్నారు. ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్న ఆర్టీసీ అధికారులు మాత్రం గ్రామాల్లో బస్సు సర్వీసులు నడపడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో బస్సు సర్వీసులు నడపాలని అయా గ్రామాల ప్రజలు కోరారు.

వసతి గృహాలపై ప్రభుతాన్నికి చిన్న చూపు

వడ్డేపల్లి, డిసెంబర్ 22 : వసతి గృహాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య అన్నారు. ఆదివారం మండలంలోని రామపురంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌ను ఆయన సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేశారు.

గోల్డెన్ జూబ్లి వేడుకలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మదనాపురం, డిసెంబర్ 22 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1973-74 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్త కోట పట్టణం హరి హర పుత్ర అయ్యప్పస్వామి అన్నదాన క్షేత్ర సమీపంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. 50సంవత్సరాల తరువాత స్నేహితులందరూ ఒకేచోట కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి రోజులను గుర్తు చేసుకుంటు, అలనాటి జ్ఞాపకాల మధురస్మృతులను నెమరువేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులు లతీఫ్, వీరన్న, జగన్మోహన్ డ్డిలను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, లక్ష్మీకాంత్‌రెడ్డి, బ్రహ్మయ్య, సత్యం, దేవదానం, పరమేశ్వర్, అహ్మద్, ప్రకాశ్, సత్యనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, మనోహర్, యాదమ్మ, వెంకటేశ్వరమ్మ, కౌసల్య, సావిత్రి, సుజాత అప్పటి ఉపాధ్యాయులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

24నుంచి అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలు

మల్దకల్, డిసెంబర్ 22 : మండలంలోని దాసరిపల్లిలో శ్రీసవారమ్మ అవ్వ దేవత ఆశీస్సులతో ఈనెల 24, 25వ తేదీల్లో అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు కబడ్డీ యూత్ సభ్యులు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి విజేతకు రూ.40వేలు, రెండో విజేతకు రూ.30వేలు, మూడో విజేతకు రూ.20వేలు, నాలుగో విజేతకు రూ.15వేలు, ఐదో విజేతకు రూ.10వేలు, ఆరో విజేతకు రూ.5వేలు నగదును దాతల ద్వారా అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లు 24 ఉదయం 10 గంటల వరకు గ్రౌండ్‌లో ఉండాలని పేర్కొన్నారు. వివరాలకు 9959154919, 8179382524 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

గోపాల్‌పేట, డిసెంబర్ 22 : యాసంగిలో వరి పంట సాగు చేసుకునే రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి కరుణశ్రీ ఆదివారం ప్రకటనలో తెలిపారు. కావల్సిన రైతులు పట్టాదాల్ పాసుపుస్తకం, ఆధార్ కార్డుతో మండలంలోని వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె కోరారు. ఎంటీయూ 1010 (దొడ్డు రకం) 25 కేజీల బ్యాగ్ పూర్తి ధర రూ.995కాగా, సబ్సిడీ పోను రూ.745 చొప్పున అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కేఎన్ఎం 1638 (సన్న రకం) 15 కేజీల బ్యాగ్ పూర్తి ధర రూ.603 ఉండగా, సబ్సిడీ పోను రూ.303 చొప్పున అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.

బాయ్స్ హాస్టల్ కేజీబీవీలో ఎంఈవో తనిఖీ

భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో రవీంద్రబాబు

ధరూరు, డిసెంబర్ 22 : విద్యార్థులకు ఆరోగ్యవంత మైన, నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని ఎంఈవో రవీంద్ర బాబు అన్నారు. అదివారం మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం, కేజీబీవీ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో వసతి గృహంలో సౌకర్యాలు, భోజనంపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సంకాపురంలో శారదామాత జయంతి

శారదామాత జయంతిని నిర్వహిస్తున్న సభ్యులు

అయిజ రూరల్, డిసెంబర్ 22 : ఆధ్యాత్మిక మానస శిరోమణి ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమ హంస సతీమణి శారదామాత జయంతి వేడుకలను ఆదివారం మండలంలోని సంకాపురంలో రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాత చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి సభ్యుడు సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు శారదామాతను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు. కార్యక్రమంలో సభ్యులు కృష్ణ, చైర్మన్ రాముడు, ఈశ్వరన్న గౌడ్, దాసు, పాగుంట, రంగులన్న, భత్తలయ్య, ఎర్రన్న, వెంకటేశ్డ్డి, పాగుంట, రుక్కన్న పాల్గొన్నారు.

వరిగడ్డి ట్రాక్టర్లతో ఇక్కట్లు

మానవపాడులో వెళ్తున్న వరిగడ్డి ట్రాక్టర్

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 22 : వరిగడ్డి ట్రాక్టర్లతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అలంపూర్ నియోజకవర్గంలో వరి సాగు ఎక్కువ శాతం లేక పోవడంతో ఇక్కడి రైతులు ఇతర జిల్లాల నుంచి వరిగడ్డిని కొనుగోలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. దీంతో ట్రాక్టర్‌ల్లో పరిమితికి మించి వరిగడ్డి వేసుకొని జాతీయ రహదారిపై నుంచి గ్రామాల గూండా వెళ్లడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా జాతీయ రహదారిపై వరిగడ్డి ట్రాక్టర్లు వెళ్లడంతో వెనకాల వస్తున్న వాహనాలకు ముందు వెళ్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. శనివారం ఉండవల్లి మండలం తక్కశిల గ్రామానికి వెళ్లే వరిగడ్డి ట్రాక్టర్ ఉండవల్లి వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఎవరికీ ఏ ప్రమాదం జరగకపోవడంతో రైతులు ఉపిరి పిల్చుకున్నారు.

ఉద్యోగ భద్రత కనీస హక్కు

- డిమాండ్లు నెరవేరే వరకు అండగా ఉంటాం

సమ్మెలో మాట్లాడుతున్న హనుమంతరావు

గద్వాల టౌన్, డిసెంబర్ 22 : ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అది వారి కనీస బాధ్యతని తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని స్మృతి వనం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మె శిబిరాన్నికి తపస్, ఎన్‌టీఎస్ఎఫ్, టీటీయూ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఖచ్చితంగా సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటనిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల డిమాండ్లు నెరవేరే వరకు తాము అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మహేందర్, ప్రతాప్, రమణారెడ్డి, లక్ష్మీనారాయణ, బుచ్చన్న, లక్ష్మికాంతరెడ్డి, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.